# బ్లాక్ అవుట్

మల్లాది వెంకట కృష్ణమూర్తి

"సారీసర్. ఇక్కడ పెగ్స్ తప్ప క్వార్టర్స్ సర్వ్ చేయరు" చెప్పాడు బేరర్.

"ఒన్ లార్జ్ పెగ్" చెప్పాను.

"మెక్ డోవెల్ సర్?"

"యస్ ప్లీజ్"

"ఎనీస్నాక్స్ సర్?"

"గ్రీన్ పీస్.... ఫ్రై"

స్టివార్డ్ ఆర్డర్ రాసుకుని వెళ్ళిపోయాడు. సిగరెట్ అంటించి ఓసారి టిఫానిస్ బార్‌వంక చూసాను. ఇది మొదటిసారి కాదు నేను దీనికి రావటం. అయిదు నెలల క్రితం బెంగుళూర్‌కి వచ్చినప్పుడు రామచంద్రగౌడ్ తీసుకువచ్చాడు.

బెంగుళూర్‌లో చాలా బార్‌లలో లాగా టిఫానిస్‌లో మైక్ ముందు పాటలు పాడే పద్ధతి లేదు. మేడమీద వున్న విశాలమయిన హాల్లో, చక్కటి వెస్టర్న్ రికార్డ్స్‌తో ఎంతో ఆహ్లాదంగా వుంటుంది.

పది నిముషాల తర్వాత యూనిఫాంలో వున్న బేరర్ ట్రేలోని వస్తువులని టేబిల్‌మీద సర్ది, విస్కీ గ్లాస్‌లో రెండు ఐస్‌ముక్కలు వేసాడు. సోడా విప్పి గ్లాస్‌లో సగందాకా సోడా పోసి వెళ్ళిపోయాడు.

సోడాసీసా అందుకుని గ్లాసు నింపాను సోడాతో. కొద్దిగా విస్కీ తాగి గ్రీన్‌పీస్‌ని రుచి చూసాను.

ఖరీదైన బార్ అవటం వల్లనుకుంటాను ఆడవాళ్ళు కూడా వచ్చారు కొందరు మొగ వాళ్ళ వెంట.

అరగంట తర్వాత మరో లార్జ్‌పెగ్ ఆర్డర్ చేసాను.

"మీ పేరేమిటి సర్?" అడిగాడు స్టివార్డ్ వచ్చి.

చెప్పాను.

"మీకు ఫోన్ వచ్చింది సర్"

లేచి కౌంటర్ దగ్గరున్న ఫోన్ దగ్గరకి నడిచాను.

"హలో"

"రామచంద్ర గౌడ్.... సారీ బ్రదర్. రాలేకపోయానివాళ"

"ఏడున్నర దాకా మీకోసం ఎదురు చూసాను. ఇంటికి ఫోన్‌చేస్తే ఇంకా రాలేదన్నారు. ఇక్కడకి వచ్చినట్లు ఎలా తెలుసు?" అడిగాను.

"మిమ్మల్ని డ్రాప్‌చేసిన డ్రయివర్ చెప్పాడు. రేపు సాయంత్రం ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వకండి. ఇవాల్టికి మన్నించాలి"

"ఇట్సాల్‌రైట్"

"రేపు ఆఫీసులో కలుద్దాం"

"సోలాంగ్" రిసీవర్‌ని నా చేతిలోంచి అందుకుని కౌంటర్‌లోని వ్యక్తి దాన్ని క్రేడిల్ మీద వుంచాడు.

బేరర్‌ని పిలచి చికెన్‌కార్న్ సూప్ ఆర్డర్ చేసాను. రెండు గుక్కలు తాగాక గ్లాసు టేబిల్ మీద పెడుతూ చూసాను నా ముందు కుర్చీలో కూర్చున్న వ్యక్తిని.

"మీది విజయనగరం కదూ?" అడిగాడతను నావంక పరిశీలనగా చూసి.

తలవూపి అడిగాను.

"మీరు మహారాజాలో చదివారు కదూ?"

"నన్ను గుర్తుపట్టారా?"

"రామసూరి కదా నువ్వు?"

"పదేళ్ళు దాటుతోంది నిన్ను చూసి. నువ్వేం మారలేదురా" సంతోషంగా చెప్పాడు రామసూరి.

"నీకు బట్టతల వచ్చేసింది బాగా"

నవ్వాడు, ఓసారి కన్నుకొట్టి చెప్పాడు.


"ఎక్కువైంది. కాలేజీ రోజుల్లోనే బట్టతల వుండేది. అయినా పెళ్ళయిపోయిందిగా, ఇంకేం బాధలేదు"

"నీకు ఇంకా ఈ కన్నుకొట్టి మాట్లాడే అలవాటు పోయినట్లులేదు?"

"లేదు" మరోసారి కన్నుకొట్టి చెప్పాడు.

"ఏం చేస్తున్నావ్?" అడిగాను.

ఒకోసారి మందు చాలక స్నేహితుల దగ్గర ఇలా అప్పు చేస్తుంటాను. మర్నాడు వాళ్ళు అడిగితే ఆ సంగతి నాకు గుర్తుండేది కాదు. నిజంగా అప్పు తీసుకున్నానో లేదో తెలిసేది కాదు. ఇవ్వకుండా అప్పిచ్చానని అబద్ధం ఆడారు ఒకళ్ళిద్దరు. అవసరం ఏర్పడితే వాచీ ఇస్తాను.......



"బెల్‌లో టెక్నికల్ ఆఫీసర్. నువు?"

"సింథటిక్ డ్రగ్స్‌లో అడ్మినిస్ట్రేషన్ సైడ్ పనిచేస్తున్నాను" చెప్పాను.

'సింథటిక్ డ్రగ్స్ అంటే ఐ.డి.పి.ఎలా?"

"అవును"

"హైద్రాబాద్ నించి వచ్చావా?"

"రెండు రోజులైంది. ఎల్లుండి వెళ్ళిపోతున్నాను. ఆఫీస్ పనిమీద వచ్చాను" చెప్పాను.

"మా ఇంటికి రారాదు రేపు? జవహర్ నగర్‌లో వుంటున్నాను"

"ఎడ్రస్ ఇవ్వు. మళ్ళీ నాలుగైదు నెలలలో వస్తాను. ఈసారి టైం లేదు"

ఓ పేపర్ నేప్‌కిన్ అందుకుని దానిమీద తన ఇంటి చిరునామా రాసిచ్చి చెప్పాడు.

"తప్పకుండా రావాలి. రెండు రాత్రులు నాకు కేటాయించాలి నువు. మన వాళ్ళలో చాలామంది హైద్రాబాద్‌లో నేవున్నారు. ఎన్నో మాట్లాడాలి" ఆహ్వానించాడు ఎంతో అప్యాయంగా.

బేరర్ చికెన్‌కార్న్ సూప్‌బోల్ నాముందు వుంచాడు.

"నువేం తీసుకుంటావ్?" అడిగాను రామసూరిని.

"హెర్క్యులెస్ రమ్. ఆ టేబిల్ నాది నాగ్లాసు అక్కడ వుంది. నిన్నుచూసి మధ్యలో వచ్చాను" చెప్పాడు దూరంగా వున్న ఓ టేబిల్ చూపించి మరో ఇద్దరు కూర్చుని వున్నారు అక్కడ.

"నాతో ఓ పెగ్ తీసుకో" అని బేరర్‌ని లార్జ్‌పెగ్ రమ్, గ్రీన్ పీస్ తెమ్మని చెప్పాను.

"నువ్వొచ్చినప్పటినించీ నిన్ను చూస్తున్నాను కాని నువు అవునో కాదోనని అను మానం, టెలిఫోన్‌లో మాట్లాడి వస్తూంటే నడకనిబట్టి గుర్తుపట్టేసాను" చెప్పాడు రామసూరి.

నా గ్లాసులో మిగిలింది ఖాళీచేసి చికెన్ కార్న్ సూప్ తినసాగాను. రామసూరి రమ్ తాగుతూ మా క్లాస్‌మేట్స్ గురించి అడగ సాగాడు. తెలుసున్నంత మటుకు సమాధానాలు చెప్పాను"

తన గ్లాస్‌ని త్వరగా ఖాళీ చేసేసాడు. బేరర్ రాగానే నేను భోజనం ఆర్డర్ చేస్తూ అడిగాను రామసూరిని అతని భోజనం గురించి"

"వద్దు. నేనింటికెళ్ళి తింటాను, మా ఆవిడ ఎదురుచూస్తూంటుంది"

నాలుగైదు నిముషాల తర్వాత తిరిగి తన స్నేహితుల దగ్గరికి వెళ్ళిపోయాడు.

మర్నాడు రాత్రి ఎనిమిదన్నరకి రేస్‌కోర్స్ రోడ్‌లోని స్విస్ కాఫేకి వెళ్ళాం నేను, మా డీలర్ రామచంద్రగౌడ్.

మైక్ ముందు నిలబడి పాతికేళ్ళ యువకుడొకడు కన్నడ పాట ఒకటి పాడుతున్నాడు. రామచంద్రగౌడ్ ముందరే టేబిల్ రిజర్వ్ చేయడం వల్ల ఇబ్బంది లేకపోయింది.

గౌడ్ స్టివార్డ్‌కి ఆర్డరిచ్చాక అడిగాను స్టివార్డ్‌ని.

"ఆ పాటలు పాడే అతను హిందీ పాటలు కూడా పాడతాడా?"

"యస్ సర్. ఎనీరిక్వెస్ట్స్?"

చిన్న కాగితం ముక్క అందించాడు నాకు. దానిమీద ఇంగ్లీష్‌లో, బ్లాక్ లెటర్స్‌లో "ముఖేష్ పాటలు ఏమైనా". అని రాసి అందించాను.

పది నిముషాల తర్వాత 'మైనె తుజ్‌కో ప్యార్ కరేగా ఇత్‌నా....' పాట శ్రావ్యంగా పాడసాగాడు అతను.

రామచంద్రగౌడ్ జిమ్‌లెట్ తాగుతూ వ్యాపారానికి సంబంధించిన విషయాలు చర్చించ సాగాడు నాతో.

తొమ్మిదిన్నరకి మా బిల్ చెల్లించేసాము. చిల్లరకోసం ఎదురుచూస్తుండగా లోపలికి వచ్చాడు రామసూరి.

"హలో ఎనదర్ ప్లెజెంట్ సర్‌ప్రైజ్" అతన్ని కూర్చోమన్నట్లుగా సౌంజ్ఞచేసి, చెప్పాను.

కూర్చున్నాడు. కళ్ళు ఎర్రగా వున్నాయి. రమ్ వాసన వేస్తోంది.

రామచంద్ర గౌడ్‌కి పరిచయం చేసాను రామసూరిని.

"నైస్ మీటింగ్ యు"

రామసూరి ముద్దగా చెప్పాడు. అతని వుచ్చారణని బట్టి బాగా నిషాలో వున్నాడని అనుకున్నాను.

"చిన్న హెల్ప్ చెయ్యాలి బ్రదర్" అడిగాడు.

"ఏమిటి"?

"ఓ వంద కావాలి... రేపిచ్చేస్తాను"

జేబులోంచి పర్స్‌తీసి వంద రూపాయల నోటు అందించాను రామసూరికి.

"థాంక్స్ బ్రదర్. అడగ్గానే ఇచ్చావ్. ఏం అనుకోకు".

దాన్ని జేబులో పెట్టుకుని తన ఎడం చేతి కున్న గడియారాన్ని తీసి నాకు అందించాడు.

"ఇది దేనికి?" అడిగాను ఆశ్చర్యంగా

"వంద ఇచ్చి దీన్ని తీసుకుంటాను రేపు"

"అవసరం లేదు. ఆ మాత్రం నమ్మకం లేకపోతే ఇచ్చి వుండేవాడిని కానసలు".

దాన్ని అతనివైపు తోసాను.

రామసూరి దాన్ని ఓ పేపర్ నేప్‌కిన్‌లో చుట్టి మళ్ళీ నావైపు తోసాడు.

"ఊహూ ఇదిచ్చి వంద తీసుకో రేపు."

చేతి గడియారం చుట్టిన పేపర్‌మీద తన ఆఫీస్ టెలిఫోన్ నంబర్, ఎక్స్‌టెన్షన్ రాసాడు.

"వద్దు అవసరం లేదు"

మళ్ళీదాన్ని అతనివైపు తోసాను.

అయిష్టంగా చూసాడు దానివంక. దాన్ని మరోసారి నావైపు జరిపిచెప్పాడు.

"ఉంచు"

"ఫర్వాలేదు, మీ దగ్గిరే వుంచండి" రామచంద్రగౌడ్ కల్పించుకుని చెప్పాడు.

మీకు తెలీదు...."

"ఏం తెలీదు?" అడిగాను.

"ఇదినీవు తీసుకోకపోతే ఎప్పటికీ నీవంద నీకు తిరిగి రాకపోవచ్చు".

"వెంటపడి వసూలు చేసుకొంటాను" నవ్వుతూ చెప్పాను.

"అదికాదు. నాకు ఓ గమ్మత్తయిన అలవాటుంది...."

ఓసారి మా ఇద్దరి వంకా చూసి చెప్పాడు చిన్నగా నవ్వి.

"....బాగా తాగితే, ఆ సమయంలో ఏం జరిగింది నాకు గుర్తుండదు."

"అంటే?" అడిగాను.

ఒకోసారి మందు చాలక స్నేహితుల దగ్గర ఇలా అప్పు చేస్తుంటాను. మర్నాడు వాళ్ళు అడిగితే ఆ సంగతి నాకు గుర్తుండేది కాదు, నిజంగా అప్పు తీసుకున్నానో లేదో తెలిసేది కాదు. ఇవ్వకుండా అప్పిచ్చానని అబద్ధం ఆడారు ఒకళ్ళిద్దరు. అప్పటినించి ఇలా అప్పు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడితే వాచీఇస్తాను వాళ్ళకి తాకట్టులాగా. మర్నాడు వాచీ తెచ్చిచ్చి డబ్బు తీసుకుంటారు. గుర్తులేక పోయినా నమ్మకం ఉంటుంది".

చురుగ్గా చూసాను రామసూరి వంక.

"ఎన్నాళ్ళనించి?" అడిగాను.

"గుర్తుండక పోవటమా? సంవత్సరం నించి"

"ఎంత కాలం నించి తాగుతున్నావ్?"

"పదకొండేళ్ళ నించి. విజయనగరంలో కూడా తాగేవాడిని".

"ఎంత తాగుతావు?"



## రక్షించండి

పోలీస్ స్టేషన్‌లోకి పరిగెత్తు కొచ్చాడు పరాంకుశం.

"ఇన్‌స్పెక్టర్ గారూ, మా ఆవిడ్ని రోకలితో బలంగా తలపై కొట్టానండీ...." అన్నాడు వగరుస్తూ.


"ఏమైంది? ఆమె చచ్చిపోయిందా?" ఆదుర్దాగా అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"లేదండి....రోకలి లాక్కుని నావెనకే వస్తోంది....రక్షించండి బాబోయ్....' అన్నాడు పరాంకుశం.

—మెడ్డు ప్రవీణ (అనంతపురం)

అందుకు!

—ఎవిఎమ్





**ఎందుకు ?**

"వెయ్యి మూటలు సిమెంట్ కావాలి." అన్నాడు కంట్రాక్టర్ కమలనాథ్.

"ఎందుకు ?" అడిగాడు ఆఫీసర్ ఆనంద రావు.

"అండర్ గ్రవుండ్‌లో ఓ రూము కట్టాలి" అన్నాడు కమలనాథ్.

"ఎందుకు ?" మళ్ళీ అడిగాడు ఆనంద రావు.

"సిమెంట్ బస్తాలు దాచి పెట్టడానికి" తాపీగా చెప్పాడు కమలనాథ్.

— త్యాగు' (జయంపు)

"కనీసం పది పెగ్స్"

"రోజూ ?"

"ప్రతీ రాత్రి"

కొన్ని క్షణాలు రామచంద్రగౌడ్, నేను ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నాం.

"ఆరోగ్యం ఎలావుంది?" అడిగాను.

"పర్వాలేదు 'లివ్ ఫిఫ్టీటు' టేబ్లెట్స్ వాడు తున్నాను" చెప్పాడు రామసూరి.

"రోజుకి రెండునిబ్స్‌పైన తాగితే ఏమాత్రలు పనిచెయ్యవ్ తెలుసా? నా ఆరోగ్యం ఇప్పటికే పూర్తిగా దెబ్బతింది. నీవు తక్షణం డాక్టర్‌ని చూడటం మంచిది" చెప్పాను.

"బాగానే వున్నానే" చెప్పాడు రమ్ తాగుతూ.

"ఆల్కహాల్ వల్ల వచ్చే అనారోగ్య లక్ష ణం నీలో వుంది. లిక్కర్ తీసుకున్నప్పుడు ఏం జరిగిందో ఇలా మర్చిపోవటాన్ని ఇంగ్లీ ష్‌లో 'బ్లాక్ అవుట్' అంటారు, ఆ స్థితిలో మందు మానేసి సరయిన ట్రీట్‌మెంట్ తీసు కోవడం మంచిది" మందలింపుగా చెప్పాను.

నేను సీరియస్‌గా చెప్పడంతో రామసూరి మొహంలోకి భయం ప్రవేశించింది.

"నిజమా?" అడిగాడు.

"అవును"

"గుడ్‌గాడ్. రేపే డాక్టర్‌ని చూస్తానయితే" అని కొన్ని క్షణాలు ఆలోచించి చెప్పాడు.

"ఇంకొక్కటే పెగ్ బ్రదర్ ఈరాత్రికి".

**దేనికి గడియారం ఇస్తే తీసుకోలేదు.** రామ చంద్రగౌడ్ చెప్పాడు.

"నే తీసుకొంటాను. రేపు మీకు వీలవదు బహుశ. ఎల్లుండి రామసూరిగారిని నేను కలు స్తాను".

**"అవును అదే మంచిది"** చెప్పాడు రామ సూరి తన చిరునామా రాసి ఇచ్చాడు రామ చంద్ర గౌడ్‌కి.

"సాయంత్రం ఆరు తర్వాత ఎనిమిది మధ్య ఇంట్లో మీ కోసం ఎదురు చూస్తుం టాను" చెప్పాడు.

రామచంద్ర గౌడ్ నించి నాకు పదిరోజుల తర్వాత మనిఆర్డర్ వచ్చింది—వంద రూపాయ లకి.

దాదాపు అయిదు నెలల తర్వాత మళ్ళీ బెంగుళూర్ వెళ్ళాను. వెళ్ళిన మర్నాడు నేను, రామచంద్రగౌడ్ జయనగర్ ఎక్స్‌టెన్షన్‌లోని రామసూరి ఇంటికి వెళ్ళాం అతన్ని చూడటా నికి.

"సారీ ఆయన మరణించి రెండు నెలలు దాటుతోంది" చెప్పారు ఆ ఇంట్లో వున్న మరె వరో.

"గాడ్ గ్రేషియస్. ఎలా?" అడిగాను బాకు కత్తిలా గుండెల్లో దిగింది వెంటనే.

"తాగడం వల్ల"

"ఆయన కుటుంబం?" అడిగాడు రామ చంద్రగౌడ్.

"విజయనగరం వెళ్ళిపోయారు. పాపం ఆయన ఏం మిగల్చలేదు. ఇక్కడెలా బ్రతక గలరు?" రామసూరికి మేం కావలసినవాళ్ళం అని గ్రహించి చెప్పాడు ఆ కొత్తవ్యక్తి.

కలతపడ్డ మనసుతో కారెక్కాం.

"బ్లాక్ అవుట్ పీరియడ్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటే ఇంత త్వరగా మరణించవాడే?" అన్నాను నేను బాధగా.

రామచంద్ర గౌడ్ చాలాసేపు మౌనంగా వుండిపోయాడు. సమాధానం చెప్పలేకపోయాడు.

"మర్నాడు వుదయానికి మీ మాటలు ఆయ నకి గుర్తుండి వుండవ్చు. ఆ రాత్రి బ్లాక్ అవుట్ పీరియడ్‌లో చెప్పి వుంటారు....ఆ సంగతి ఓ కాగితంపై రాసి అతని జేబులో వుంచి వుండ వలసింది మనం" ✱

---

## మీకూ-మీ స్నేహితుడికీ మధ్య టెలీపతీ

మీ పరిచయస్థులందర్నీ పార్టీకి పిలవండి. మీ స్నేహితుడి ఆలోచనా తరంగాల్ని మీరు పసిగట్టగలనని చెప్పండి. ఒక పేక వారికి ఇచ్చి అందులో ఒక కార్డు సెలక్ట్ చేసుకోమని చెప్పి మీరు ఆ గదిలోంచి బైటకి వెళ్ళిపోండి. మళ్ళీ మీరు తిరిగొచ్చేసరికి, వాళ్ళు ఎన్నుకున్నకార్డుని బల్లమీద బోర్లా తిప్పి, మీ స్నేహితుడు, మీరే గదిలోంచి వచ్చారో ఆ గదిలోకి వెళ్ళిపోతాడు.

మీరు ఆ కార్డునే చూస్తూ పక్కగదిలో వున్న మీ స్నేహితుడి మెదడు బహిర్గతం చేసే ఆలోచనని పట్టుకోవటానికి ప్రయత్నించండి. నిముషం తరువాత చెప్పండి.

కళావరు నాలుగు.

మీ పరిచయస్థులు దిగ్భ్రాంతులై మీవంక చూస్తారు. ఎలా చెప్పగలి గేరు మీరు? ఇదే పుస్తకంలో వేరేచోట చూడండి........ఆ హా హా కొంచం ఆలోచించండి. తరువాత చూడండి.